## బిజెపి నాయకులపై చార్మినార్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు

చార్మినార్, నవంబరు 1 ప్రభాతవార్త : బిజెపి నాయకుడు ఇంటిపై దాడి చేసిన సంఘటనలో ఏడు మంది బిజెపి నాయకులపై చార్మినార్ పోలీసులు కేసు నమోదు చేశారు. చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. బండిఅడ్డ ప్రాంతానికి చెందిన పి.ముకేష్ కుమార్ గుల్జారాహౌస్ డివిజన్ ఓబిసి మోర్చ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ముకేష్ కుమార్ రెండు రోజుల క్రితం పార్టీకి రాజీనామా చేశారు. కాగా మంగళవారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో ఘాన్సీ బజార్ డివిజన్‌కు చెందిన బిజెపి నాయకులు ఉమేష్ సింగానియా, తరుణ్ కుమార్ అగర్వాల్, అంకుట్ బన్సల్, వేణు గోపాల్‌తో పాటు మరో ముగ్గురు బిజెపి నాయకులు కలిసి బండిఅడ్డలోని ముకేష్ కుమార్ ఇంటికి వచ్చి గొడవకు దిగారు. అంతు చూస్తామని బెదిరించటంతో ముకేష్ కుమార్ ఈ విషయమై చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏడు మంది బిజెపి నాయకులపై 143, 341, 50 4, 506, ఆర్‌బై దబ్ల్యు 149 ఐపిసి సెక్షన్ల కేసు నమోదు చేసి నోటీసులు ఇవ్వటం జరిగిందని ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. చార్మినార్ పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి



మృతిచెందిన సాధిక్

దుండిగల్, నవంబర్ 1 ప్రభాతవార్త: గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో యువకుడు మృతిచెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని టోలిచౌకి ప్రాంతానికి చెందిన ఎండి. సాధిక్(27) ఖతార్ కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. నెలరోజుల క్రితం నగరానికి వచ్చిన సాధిక్ బుధవారం రాత్రి ఔటర్‌రింగురోడ్డుపై కారులో వెళ్తుండగా మల్లంపేట ఎగ్జిట్ వద్ద కారులో పెట్రోల్ అయిపోయి ఆగిపోయింది. దీంతో సాధిక్ పెట్రోల్ కోసం వెళ్ళేందుకు రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్ళింది. ఈప్రమాదంలో తీవ్రగాయాలపాలైన సాధిక్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని వైద్యశాలకు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## 16వ అంతస్తు పైనుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య



మృతుడు గాంధీలాల్

నార్సింగి, నవంబర్ 1 ప్రభాతవార్త : అనారోగ్యం, కుటుంబ సమస్యల కారణంగా ఓ వ్యక్తి 16.వ,అంతస్థు పైనుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నల్గొండ జిల్లా మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన గోలియా నాయక్ కుమారుడు బర్మావత్ గాంధీలాల్(45) వ్యాపారం చేసుకుంటూ భార్యతో కలిసి ప్రస్తుతం గండిపేట మండలంలోని పీరంచెరువు పీబెల్‌సిటీలో ఉంటున్నాడు. గత కొంత కాలంగా ఇతడు అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. భార్యతో గొడవలు జరుగుతున్నాయి. ఇంతలో మనస్థాపం చెంది తనుంటున్న పీబెల్ సిటీలోని 16.వ,అంతస్థు పైకి వెళ్లి కిందకు దూకడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు బర్మావత్ శ్రీనివాస్‌రావ్ మా అన్నను వదిన స్వర్ణ మానసికంగా హింసించిందని, చిత్ర హింసలకు గురి చేసిందని, పిచ్చివాడని ప్రచారం చేసిందని ఆమె వల్లనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని, ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## సొంతగూటికి మాజీ డిసిసి అధ్యక్షుడు కెఎం.ప్రతాప్



కెఎం.ప్రతాప్, విశాల్‌గౌడ్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

పేట్‌బషీరాబాద్, నవంబర్ 1 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన ఉమ్మడిరంగారెడ్డిజిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కెఎం.ప్రతాప్, యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, యువనాయకులు కెపి.విశాల్‌గౌడ్, సీనియర్ నాయకులు రషీద్, వైఎస్సార్‌టిపి సీనియర్ నాయకులు రామగౌడ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో జరిగిన రాహుల్‌గాంధీ విజయభేరి సభలో వారికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. విలువలతో కూడిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సుభాష్‌రెడ్డి, కృష్ణ, శ్రీధర్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**జూబ్లిహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్**



యూసుఫ్‌గూడ మహమూద్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్న జూబ్లిహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్

యూసుఫ్‌గూడ, నవంబరు 1, ప్రభాతవార్త : ప్రజా అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్య మవుతుందని జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్ అన్నారు. బుధవారం యూసుఫ్‌గూడ మహ్మూద్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం ప్రజలను పట్టించుకోకుండా వదిలేసి వెళ్ళే వ్యక్తిని కాదని 5ఏళ్ళ పాటు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గం ప్రజలందరికి సేవ చేసుకుంటూ ఉంటానని అన్నారు. గత 9ఏళ్ళ కాలంలో బిఆర్ఎస్ చేసిందేది లేదని అయితే అభివృద్ధి చేశామంటూ మాయ మాటలు చెప్తూ బూతద్దంలో ప్రజలకు చూపుతూ మోసం చేస్తునాన్నరని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన 6గ్యారెంటీ హామీలను ఈనియోజకవర్గంలో తప్పకుండా అమలు చేసి చూపుతామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో జూబ్లిహిల్స్‌ను దేశానికే ఆదర్శంగా తయారు చేసి చూపుతామని అన్నారు. క్రికెట్‌లో కెప్టెన్‌గా టీమ్‌ను ఎలా ముందుకు నడిపించాలో తనకు తెలుసు అనీ అక్కడ కేవలం 11మంది మాత్రమేనని ఇక్కడ నియోజకవర్గం ప్రజలందరికి సామాన్య కార్యకర్తగా తాను విధులు నిర్వర్తిన్నానని అన్నారు. మహిళలు కాంగ్రెస్‌ను ముందుండి నడిపించాలని మీ సోదరుడికి గణ విజయాన్ని చేకూర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో బిసిసి అధ్యక్షులు అనీల్‌కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు భవాని శంకర్, ఉపేందర్ రెడ్డి, గుర్రం మురళీగౌడ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, పెద్ద శ్రీశైలం యాదవ్, కిరణ్ కుమార్, ప్రీతి, దూదల రవి గౌడ్, మనోజ్ యాదవ్, మోచిన్, సుల్తాన్, జాఫర్ హుస్సేన్, ఇమ్రాన్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి చర్యలతో పార్టీకి రాజీనామా

**పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమరయ్య**

హైదరాబాద్, నవంబర్ 1,ప్రభాతవార్త: రేవంత్‌రెడ్డి చర్యతో కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టిపోతుందని ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమరయ్య మండిపడ్డారు. తెలుగుదేశం నుంచి వచ్చిన నేతలు నిజమైన కాంగ్రెస్ నేతలను పార్టీకి దూరం చేస్తున్నారని అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తల్లిలాంటి పార్టీని వీడుతున్నందుకు ఆవేదన కలుగుతుందంటూ కన్నీరు పెట్టుకున్నారు. 44సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసిన తనపట్ల రేవంత్‌రెడ్డి వ్యవహరించిన తీరు అభ్యంతరకరమన్నారు. నాజీవితంలోనే ఇలాంటి పిసిసి అధ్యక్షుడిని చూడలేదని బూటకు సర్వేలతో తెలుగు దేశం నుంచి వచ్చిన వారికి టికెట్లు ఇస్తున్నారని త్వరలోనే తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు.



హైదరాబాద్ వార్త

# రేపటినుంచి నామినేషన్ల స్వీకరణ

**జిల్లాలోని 15 నియోజకవర్గాలకు ఆర్‌ఓల నియమకం**

హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా నవంబరు 3వ తేది నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియలో భాగంగా హైదరాబాద్ జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో నియమించిన ఆర్‌ఓలు (రిటర్నింగ్ ఆఫీసర్ )నామినేషన్లు స్వీకరిస్తారని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ తెలిపారు.

- ముషీరాబాద్ నియోజకవర్గానికి సంబందించి జిహెచ్‌ఎంసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న లక్ష్మినారాయణను ఆర్‌ఓగా నియమించారు. ట్యాంకబ్‌బండ్‌లోని ముషీరాబాద్ తహాశీల్దార్ కార్యాలయంలో నామినేషన్‌లు స్వీకరణ ఉండగా, తహాశీల్దార్‌గా పనిచేస్తున్న వెంకటలక్ష్మిను ఏఆర్‌ఓగా నియమించారు
- మలక్‌పేట నియోజకవర్గానికి జిహెచ్‌ఎంసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న వెంకట ఉపేందర్‌రెడ్డిని ఆర్‌ఓగా నియమించారు. నల్గొండ క్రాస్ రోడ్‌లోని డిప్యూటీ మలక్‌పేట డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారు. సైదాబాద్ తహాశీల్దార్‌గా పనిచేస్తున్న జయశ్రీని ఏఆర్‌ఓగా నియమించారు
- అంబర్‌పేట నియోజకవర్గానికి హైదరాబాద్ కలెక్టర్ భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న అపర్ణను ఆర్‌ఓగా నియమించారు. అంబర్‌పేట తహాశీల్దార్ కార్యాలయంలో నామినేషన్‌లు స్వీకరిస్తారని, తహాశీల్దార్‌గా పనిచేస్తున్న బిక్షపతిని ఏఆర్‌ఓగా నియమించారు
- ఖైరతాబాద్ నియోజకవర్గానికి జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న వెంకటేష్ దోత్రేను ఆర్‌ఓగా నియమించారు. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారు. షేక్‌పేట తహాశీల్దార్‌గా పనిచేస్తున్న అనితారెడ్డి ఏఆర్‌ఓగా నియమించారు
- జుబ్లిహిల్స్ నియోజకవర్గానికి సంబంధించి ఆర్‌డిఓగా పనిచేస్తున్న రవిని ఆర్‌ఓగా నియమించగా జుబ్లిహిల్స్‌లోని షేక్‌పేట తహాశీల్దార్ కార్యాలయంలో నామినేషన్‌లు స్వీకరిస్తారని, తహాశీల్దార్‌గా పనిచేస్తున్న మహ్మద్ నయీమ్ ఉద్దిన్ ఏఆర్‌ఓగా నియమించారు
- సనత్‌నగర్ నియోజకవర్గానికి సంబందించి హెచ్‌ఎండిఎ ఎస్టేట్ అధికారి కిషన్‌రావును ఆర్‌ఓగా నియమించారు. సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయం మూడవ అంతస్తులో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, బేగంపేట డిప్యూటీ కమిషనర్ శంకర్‌ను ఏఆర్‌ఓగా నియమించారు
- నాంపల్లి నియోజకవర్గానికి సంబందించి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న లావణ్యను ఆర్‌ఓగా నియమించగా ఆసిఫ్‌నగర్ తహాశీల్దార్ కార్యాలయంలో నామినేషన్‌లు స్వీకరిస్తారని, తహాశీల్దార్‌గా పనిచేస్తున్న ఎస్ జ్యోతిని ఏఆర్‌ఓగా నియమించారు
- కార్వాన్ నియోజకవర్గానికి సంబంధించి హైదరాబాద్ జిల్లా స్పెషల్ ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ కొమురయ్యను ఆర్‌ఓగా నియమించగా గోల్కొండ తహాశీల్దార్ కార్యాలయంలో నామినేషన్‌లు స్వీకరిస్తారని, తహాశీల్దార్‌గా పనిచేస్తున్న అహల్యని ఏఆర్‌ఓగా నియమించారు
- గోషామహల్ నియోజకవర్గానికి సంబంధించి హెచ్‌ఎండిఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న విక్టర్‌ను ఆర్‌ఓను నియమించారు. ఆబిడ్స్ జిహెచ్‌ఎంసి పార్కింగ్ కాంప్లెక్స్ నాలుగో అంతస్తులో నామినేషన్లను స్వీకరిస్తారు. నాంపల్లి తహాశీల్దార్‌గా పనిచేస్తున్న ప్రేమ్‌కుమార్‌ను ఏఆర్‌ఓగా నియమించారు
- చార్మినార్ నియజకవర్గానికి సంబందించి చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నను ఆర్‌ఓగా నియమించగా, మొఘల్‌పురా జిహెచ్‌ఎంసి స్పోర్ట్స్ కాంప్లెక్స్ మెదటి అంతస్తులో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని చార్మినార్ తహాశీల్దార్‌గా పనిచేస్తున్న నిహారికను ఏఆర్‌ఓగా నియమించారు
- చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి సంబందించి హైదరాబాద్ ఆర్‌డిఓగా పనిచేస్తున్న సూర్యనప్రకాష్‌ను ఆర్‌ఓగా నియమించారు. చాంద్రాయణగుట్ట తహాశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరిస్తుండగా, బండ్లగూడ తహాశీల్దార్‌గా పనిచేస్తున్న జయమ్మను ఏఆర్‌ఓగా నియమించారు
- యాకత్‌పురం నియోజకవర్గానికి సంబందించి హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటచారి ఆర్‌ఓగా నియమించగా, చంపాపేట తహశల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, హైదరాబాద్ ఆర్‌డిఓగా పనిచేస్తున్న కృష్ణకుమార్‌ను ఏఆర్‌ఓగా నియమించారు
- బహుదూర్‌పుర నియోజకవర్గానికి సంబందించి హైదరాబాద్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న దశరత్‌సింగ్‌ను ఆర్‌ఓగా నియమించారు. బహుదూర్‌పుర తహాశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, బహుదూర్‌పుర తహాశీల్దార్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్‌గౌడ్‌ను ఏఆర్‌ఓగా నియమించార
- సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన డిప్యూటీ కలెక్టర్ ఎస్టేట్ కార్యాయలంలో పనిచేస్తున్న ఎల్లారెడ్డిని ఆర్‌ఓగా నియమించగా, జిహెచ్‌ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయం సిటీ సివిల్ కోర్టు ఎస్టేట్ కార్యాయలంలో నామినేషన్లను స్వీకరిస్తారు. సికింద్రాబాద్ తహాశీల్దార్‌గా పనిచేస్తున్న పాండు నాయక్‌ను ఏఆర్‌ఓగా నియమించారు
- సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి సంబందించి కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్‌ను ఆర్‌ఓగా నియమించగా, కంటోన్మెంట్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, తార్నాకాలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వసంతకుమార్‌ను ఏఆర్‌ఓగా నియమించారు.

## ప్రత్యర్థుల లోగుట్టును తెలుసుకునే యత్నం

**కోవర్టులు అందిస్తున్న సమాచారమే అస్త్రంగా ప్రచారం**

**ముందస్తు జాగ్రత్తలు తీసుకుని అడుగులు**

హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికలు సమరం అరంభమైంది. ప్రత్యర్థుల ఎత్తులను చిత్తుచేసేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులుతోపాటు ఇతరరాత్రా పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు వేగుల (కోవర్టు) లను సిద్ధం చేసుకుంటున్నారు. ప్రత్యర్థుల వద్ద నమ్మకమైన అనుమాయులను పెట్టి వారి బలాబలాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వేగుల అందించే సమాచారం అభ్యర్థులకు అత్యంత అవసరంగా మారింది. సమాచారానికి తగ్గఫలితం అర్థికంగా, వస్తుపూర్వకంగా వేగులకు అందుతుంది. దీంతోపార్టీల్లో కోవర్టుల సంఖ్య పెరుగుతుందనే ప్రచారం నగరంలో జోరుగా జరుగుతుంది. అయితే వేగులిచ్చే సమాచారం సరైందా..కాదా అనే సందిగ్ధంలో అభ్యర్థులు పడుతున్నారు. ఒక్కోసారి కోవర్టులు ఇచ్చే సమాచారంతో అప్రమత్తమవ్వాలో లేక అనార్థన్ని తెచ్చిపెడుతుందో తేల్చుకోలేని పరిస్థితుల్లో అభ్యర్థులు పాట్లు పడుతున్న సంఘటనలు కొన్ని నియోజకవర్గాల్లో కనబడతున్నాయి.

**చెదురుతున్న ముందస్తు వ్యూహాలు..** గతకొంత కాలంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతివ్యూహాలను నాయకులు సిద్ధం చేసుకుంటూ వస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గరపడుతుంటంతో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వారికి అత్యంత విశ్వసీయంగా ఉండే కొంతమంది నాయకులు ఎంచుకుని ప్రత్యర్థి పాంర్టీల కండువాలు కప్పుకునేలా ప్రోత్సహిస్తున్నారు. ప్రత్యర్థి వ్యూహాలను ,ఇతరత్రా సమచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని అందుకు అనుగుణంగా నాయకులు వారి వ్యూహాలు మార్చుకుంటూ ప్రచారాలు చేస్తున్నారు. అయితే గతంలో పన్నిన వ్యూహాలు మార్చుకుంటున్న అభ్యర్థులు వేగుల సమాచారంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ వ్యూహాలు బెడిసికొడితే ఏం చేయాలోననే ఆందోళనల్లోనూ పడుతున్నారు. కోవర్టులు అధికమవ్వడం అభ్యర్థులను కలవరపెడుతుంది. ఈపరిణా మాలతో పార్టీలో ఎవ్వరికి నమ్మాలో ఎవరిని నమ్మకూడదో తెలియని సంకట స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

**తాయిళాల కోసమే..** ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు అశజూపుతున్న తాయిలాలకోసమే కోవర్టులు పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. ఎపార్టీ పట్టుకుని పనిచేసినా ఏంలాభం లేదని ఇలా చేస్తే అనతికాలంలోనే ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని ఈనిర్ణయాలను తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. నగరంలోని చాలా నియోజకవర్గాల్లో ఇలాంటి నాయకులు పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. వీరంతా ఉదయం నుంచి రాత్రివరకు పార్టీ అభ్యర్థుల చుట్టూ తిరుగుతూ వారి సమాచారాన్ని సేకరిస్తూ రాత్రికల్లా సొంతగూటికి చేరుకుని సమాచారం అందిస్తున్నట్లు తెలుస్తుంది. అభ్యర్థులు సైతం రాత్రి సమయంలో మూడోకన్నుకు తెలయకుండా వీరితో సమావేశమవుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఆత్మీయ సమ్మేళనాలతో మద్దతును కూడగట్టుకుంటున్న కాంగ్రెస్

సైబరాబాద్ ప్రతినిధి, నవంబర్ 1 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజక వర్గంలో రోజురోజుకు రాజకీయం వేడెక్కుతుంది. అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఎవరికి తోచినట్లు వారు స్థానిక పుర ప్రముఖులు, ప్రజల మద్దతును కూడగట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఎవరికివారు తమ బలాన్ని పెంచుకునేందుకు తటస్థంగా ఉన్న నాయకులను, కార్యకర్తలను ప్రసన్నం చేసుకుంటూ వారి పార్టీ బలాన్ని పెంచుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలలోని అసంతృప్త నాయకులకు గాలం వేసేందుకు ప్రయత్నం చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ అందుకు భిన్నంగా తన ఆత్మీయులు, అభిమానులు, శ్రేయోభిలాషులతో సమావేశాలను ఏర్పాటు చేసి వినూత్న రీతిలో ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేస్తూ పురప్రముఖులు, ఆయా కాలనీ సంక్షేమ సంఘాల మద్దతును కూడగట్టుకుంటూ ముందుకువెళుతున్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు కష్టజీవుల సంఘటన్ నేత టి.కృష్ణ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్‌కు స్థానిక కాలనీ వాసులు, ప్రజలు,అభిమానులు సంపూర్ణ మద్దతు పలికారు శేరిలింగంపల్లి నియోజక వర్గంలో కాంగ్రెస్‌పార్టీని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు ముక్తకంఠంతో జగదీశ్వర్ గౌడ్‌ను బలపరచటం కనిపించింది. ఈ సందర్భంగా జగదీ శ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేసే సత్తా తనకు ఉందని, ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇస్తే శేరిలింగంపల్లి నియోజక వర్గ రూపురేఖలను మార్చేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎంపీపై దాడి అమానుషం: పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, నవంబర్ 1 ప్రభాతవార్త: దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డితో తనకు సాన్నిహిత్యం ఉందని, ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు సౌమ్యులని, దాడికి పాల్పడడం శోచనీయమని అన్నారు. హింస ద్వారా బెదిరింపులకు పాల్పడలేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో హింసకు తావు లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాము కూడా క్రియాశీలంగా వ్యవహారించామని, అయితే గాంధేయ మార్గాన్ని వీడలేదని అన్నారు.

## రాజేంద్రనగర్‌లో తోకలతోనే "కమల వికాసం" సాధ్యం

**అధికార పార్టీని ధీటుగా ఎదుర్కొనే నేత తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**బరిలో నిలిస్తే చెమటోడ్చాల్సి వస్తుందంటున్న బిఆర్ఎస్ నేతలు**



నార్సింగి, నవంబర్ 1 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ సీనియర్ నేత తోకల శ్రీనివాస్‌రెడ్డితోనే "కమల వికాసం" సాధ్యమవుతుందని ఆ పార్టీ కార్యకర్తలు ఆశపడుతున్నారు. రాజకీయ వ్యూహాలు పన్నడంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను ధీటుగా ఎదుర్కోవడంలో తోకల ఆరితేరాడని, గత రెండు మార్లు మైలార్‌దేవుపల్లి డివిజన్ నుంచి స్వయంగా ఎమ్మెల్యే సోదరుడిని ఓడించి కార్పోరేటర్‌గా విజయం సాధించాడని పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో పాటు అధికార పార్టీకి చెందిన మంత్రి కేటీఆర్ ప్రచారం చేసినా, పోలీసులతో అడుగడుగునా అడ్డుతగిలి ఇబ్బందులు పెట్టినా ప్రజల మెప్పు పొంది కార్పోరేటర్‌గా వరుసగా రెండుమార్లు గెలిచి క్యాడర్‌లో జోష్‌ను తీసుకు వచ్చారు. గత ఏడాది కాలంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఖర్చు చేసిన నిధులెన్ని? ఎక్కడెక్కడ? ఎంతెంత నిధులు వెచ్చించారో? సమాచార హక్కు చట్టం ద్వారా అధికారుల నుంచి సమాచారం సేకరించి ఆ వివరాలను భారీ కటౌట్ల ద్వారా ప్రజలకు తెలిసేలా నియోజకవర్గం మొత్తం ప్రచారం చేశారు. స్థానిక సంస్థల నిధులతో చేసిన అభివృద్ధి పనులు సైతం తానే చేయించినట్లు ఎమ్మెల్యే ప్రచారం చేసుకోవడం దారుణమని, ఎమ్మెల్యే కోటా నిధులు ఖర్చు చేయడంలో ప్రకాశ్‌గౌడ్ పిసినారిగా వ్యవహరిస్తున్నారని తోకల అవకాశం వచ్చిన ప్రతీసారి అధికార పార్టీని దుయ్యబడుతూ, ఎండగడుతూ వచ్చారు. బిజెపి కార్యకర్తలకు అండగా నిలుస్తూ, పార్టీ అధిష్టానం ఆదేశించిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తూ వస్తున్నారు. తోకల రాజకీయ చతురతను చూసిన అధికార పార్టీ నాయకులు సైతం తోకలకు ఎమ్మెల్యే టికెట్ రాకూడదని కోరుకుంటున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. తోకలకు కాకుండా బిసి నాయకులకు బిజెపి టికెట్ ఇస్తే తమకు ఎదురుండదని, తోకలను బరిలోకి దింపితే చెమటోడ్చాల్సి వస్తుందన్న చర్చ అధికార పార్టీ నేతలు కూడా చేస్తున్నారు. ఈ సారి తనకు అవకాశం ఇస్తే రాజేంద్రనగర్‌లో కాషాయం జెండాను ఎగుర వేసి, తన సత్తాను చాటుతానని తోకల ధీమా వ్యక్తం చేస్తున్నారు. తోకల రెడ్డి సామాజిక వర్గంకు చెందిన నేత కావడంతో ఆయనకు నియోజకవర్గంలోని అన్ని పార్టీలలో ఉన్న రెడ్డిలంతా అండగా నిలుస్తారన్న బలమైన వాదన వినిపిస్తుంది. మూడుసార్లు బీసీకే ఎమ్మెల్యేగా అవకాశం దక్కిందని, ఈ దఫా రెడ్డిలు ఏ పార్టీ నుంచి బరిలోకి దిగినా అండగా నిలిచి, అసెంబ్లీకి పంపించాలన్న కసి రెడ్డి సామాజిక వర్గం నాయకులలో కనిపిస్తుంది. బిజెపి గెలువాలని కోరుకుంటే తోకలను మించిన నేత మరొకరు లేరన్న చర్చ నియోజకవర్గంలో కొనసాగుతుంది. తోకల బీజేపీలోని సీనియర్ నేతలను కలుపుకోవడం లేదని, ఒంటెద్దు పోకడలు పోతున్నారన్నది ఆయనకు టికెట్ రావడంలో కొంత ప్రతికూల అంశంగా మారింది. ఏది ఏమైనా ఈ సారి అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ గట్టి పోటీ ఇవ్వాలన్నా, అధికార పార్టీకి గెలుపు కోసం తీవ్రంగా శ్రమించాలన్నా సీనియర్ నేత, మైలార్‌దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ కార్యకర్తల నుంచి వస్తుంది. బిజెపి అధిష్టానం ఎవరికి అవకాశం కల్పిస్తుందో వేచి చూడాల్సిందే.



మౌలాలి ఆర్‌పిఎస్‌ఎఫ్ ప్రధాన గేట్ ముందు రన్‌ఫర్ యూనిటీ ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్‌పిఎస్‌ఎఫ్ అధికారులు

## ఉత్సాహంగా రన్ ఫర్ యూనిటీ

తార్నాక, నవంబర్ 1 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మౌలాలీలోని రైల్వే రక్షణ ప్రత్యేక దళం (ఆర్‌పిఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయి పటేల్ జయంతిని పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌పి ఎస్‌ఎఫ్ అధికారులు, సిబ్బంది సర్దార్ వల్ల బాయి పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విధినిర్వాహణలో అమరులైన వారిని స్మరించుకోవాలని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌పిఎస్‌ఎఫ్ అధికారులు పరుగు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే పిసీఎస్‌సీ అరోమా సింగ్ టాకూర్, హైదరాబాద్ జిల్లా డిఎస్‌సీ అనూప్ కుమార్ శుక్లా, ఆర్‌పీఎస్‌ఎఫ్ 7వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ఎస్.ఎన్. అహుజా, 7వ బెటాలియన్ అడ్జుతంట్ డి.శ్రీనవాసరావు, ఎఎస్‌సి ట్రెయినింగ్ సెంటర్ అధికారులు కె.రాజ్‌గోపాల్ రెడ్డి, జె.హెచ్. ముదిలియార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## యువకులకు ఎల్లప్పుడు అండగా ఉంటాం : మంత్రి తలసాని



బిఆర్ఎస్‌లో చేరిన యువకులను అభినందిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

అడ్డగుట్ట, నవంబర్ 1 ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని, వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర మంత్రి సనత్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద రాంగోపాల్ పేట్ డివిజన్ నల్లగుట్టకు చెందిన సందీప్, నవీన్, లలిత్, రాజేందర్లతో పాటు 10 మంది యువకులు బిజెపి రాజీనామా చేసి మంత్రి తలసాని సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.

## 24 లక్షలు సీజ్

చార్మినార్, నవంబరు 1 ప్రభాతవార్త : ఎన్నికల నియమావళి నేపథ్యంలో భాగంగా దక్షిణ మండలం టాస్క్ ఫోర్సు పోలీసులు చార్మినార్ పోలీసులు కలిసి బుధవారం సాయంత్రం రాష్ట్ర హైకోర్టు సమీపంలో



చార్మినార్ పోలీసులు సీజ్ చేసిన 24 లక్షల 50 వేల రూపాయలు

తనిఖీలు చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేక పోవటంతో ఇద్దరు ఆటో డ్రైవర్లు నుంచి 24 లక్షల 50 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. చార్మినార్ ఎసిపి రుద్రభాస్కర్ కథనం ప్రకారం.. శివరాంపల్లి రాఘవేంద్రకాలనీకి చెందిన మహ్మద్ జహీరుద్దీన్ (66) ట్రాన్స్ పోర్టు వ్యాపారి. అతని వద్ద ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ ఆజం (44), చింతల్‌మెట్‌కు చెందిన మహ్మద్ ఫహీం (38)లు ఆటో డ్రైవర్లుగా పని చేస్తున్నారు. బుధవారం సాయంత్రం ఆటో డ్రైవర్లు అయిన మహ్మద్ ఆజం, మహ్మద్ ఫహీంలు కలిసి వాహనంలో 24 లక్షల 50 వేల రూపాయల నగదును రాఘవేంద్ర నగర్ కాలనీకి తీసుకెళ్తున్నారు. కాగా హైకోర్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్సు పోలీసులు చార్మినార్ పోలీసులకు అనుమానం వచ్చి వాహనం నిలిపి తనిఖీ చేయగా వారి వద్ద డబ్బులు లభించాయి డబ్బులకు సంబంధించి ఎటువంటి పత్రాలు లేక పోవటంతో 24 లక్షల 50 వేల రూపాయాల నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. వ్యాపారి మహ్మద్ జహీరుద్దీన్, ఆటో డ్రైవర్లు మహ్మద్ ఆజం, మహ్మద్ ఫహీంపై కేసు నమోదు చేశారు.

### బీఆర్ఎస్‌కు మహిళలు బుద్ది చెప్పాలి: కోట నీలిమ

సికింద్రాబాద్, నవంబర్ 1 ప్రభాతవార్త : మహిళా అభివృద్ధి, అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని మహిళలతో ప్రత్యేకంగా బుదవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఎదుగుదలను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలిపారు. 33శాతం రిజర్వేషన్‌ను డిమాండ్ చేసిన ముఖ్యమంత్రి కుమార్తె తెలంగాణ ప్రభుత్వంలో మంత్రి పదవులు, పోటీ చేసేందుకు టికెట్లను ఇవ్వాలని తండ్రి కేసీఆర్‌కు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. మహిళా అభ్యున్నతికిక ఏమాత్రం కృషి చేయని బీఆర్ఎస్ మహిళలు బుద్ది చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

# గోషామహల్ నియోజకవర్గంపైనే అందరిదృష్టి

## అధికార పార్టీ అభ్యర్థి ప్రకటన ఆలసత్వంపై నాయకుల్లో ఆందోళన

గోషామహల్, నవంబరు 1 ప్రభాతవార్త: గోషామహల్ నియోజక వర్గంపైనే ఇప్పుడు అందరిదృష్టి ఆకర్షిస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ ఏ పార్టీ చేయని దైర్యంతో ఏకంగా 115 స్థానాలలో తమ పార్టీ అభ్యర్థిని ప్రకటించి బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు సవాలు విసిరారు. కాని గోషామహల్, నాంపల్లి నియోజకవర్గాలకు ఇప్పటి వరకు ఆపార్టీ అభ్యర్థులను ప్రకటించక పోవడంతో అటు ఆశావహులు, ఇటు నాయకులు, కార్యకర్తల అయోమయంలో పడేసింది. ఎందుకు ప్రకటించడంలేదో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించారు. ఆ పార్టీల కు చెందిన అభ్యర్థులు బస్తీలలో తిరుగుతూ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు.కాని నామినేషన్ల ప్రారంభానికి మరో రెండు రోజులు మాత్రమే ఉంది.దీంతో నియోజకవర్గం ప్రధాన వ్యాపార వాణిజ్య కేంద్రంగా మారడంతో అందరి దృష్టి వీటిపై పడింది. బరిలో మూడు పార్టీల అభ్యర్థులు ఉన్న చివరకు ఇక్కడ మాత్రం ద్విముఖ పోటి మాత్రమే ఉంటుంది. బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మధ్యనే అసలైన పోటి ఉంటుంది. కాంగ్రెస్ నుంచి బలమైన అభ్యర్థి రంగంలో లేకపోవడం దీనికి తోడు మహిళా అభ్యర్థి కావ డంతో పోటి అంతంత మాత్రంగానే ఉంటుంది. నియోజకవర్గం లో ఉన్న రెండులక్షల 45వేల ఓట్లు ఉన్నాయి. మైనార్టీ ఓట్లు బిఆర్ఎస్‌కు పడే అవకాశాలు అధికంగా ఉన్నాయి. బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్యనే పోటి రసవత్తరంగా ఉంటుంది. గోషామహల్ నియోజకవర్గంలోని జాంబాగ్ డివిజన్, దత్తాత్రేయ డివిజన్‌లోని మైనార్టీ ఓట్లు అధికంగా ఉన్నాయి. బేగంబజార్, గోషామహల్, గన్‌ఫౌండ్రి, మంగళ్‌హాట్ డివిజన్లలో స్వల్పంగా మైనార్టీ ఓట్లు ఉన్నాయి. ఇక్కడ మాత్రం హిందువుల ఓట్లు అత్యధికంగా ఉన్నప్పటికి మూడు పార్టీల అభ్యర్థులకు హిందువులు ఓట్లు పడుతాయి. ఏక పక్షంగా మైనార్టీ ఓట్లు బిఆర్ఎస్‌కు పడితే హిందువుల ఓట్లు మాత్రం మూడు పార్టీల అభ్యర్థులకు పోలైతాయి. కాని విచిత్రం ఏమిటింటే బిఆర్ఎస్ గెలువాలంటే మైనార్టీ ఓట్లపై ఆధారపడి ఉండాల్సిందే.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహిళా స్థానికేతురాలు కావడంతో ఆమె ప్రచారంలో నానా తంటాలు పడే అవకాశాలు ఉన్నాయి. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు గెలుపు కోసం ఎత్తులు, పైఎత్తులు వేస్తుంటారు. అయితే ఓటర్ల మదిలో ఏ పార్టీ ఉందన్నది ఆసక్తి నెలకొంది. నాంపల్లి, గోషామహల్ నియోజకవర్గాలకు ఎప్పుడు బిఆర్ఎస్ అభ్యర్థులను అధినేత కెసిఆర్ ప్రకటిస్తారో వేచి చూడాల్సిందే.

## శ్రీనగర్ కాలనీలో బిజెపి ర్యాలీ



శ్రీనగర్ కాలనీలో ర్యాలీలో పాల్గొన్న బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తిరెడ్డి

యూసుఫ్‌గూడ, నవంబరు 1, ప్రభాతవార్త : బీసీలు అధికంగా ఉన్నా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయితే బీసీనే ముఖ్యమంత్రి అభ్యర్థిగా చేస్తామని ప్రకటించిన సందర్భంగా బిజెపి పార్టీ పిలుపు మేరకు ప్రధాని మోడీ కేంద్ర హోం శాఖ మంత్రి అమీత్‌షాకు ధన్యవాదాలు తెలుపుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండాను ఎగురవేసి బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించిన దమ్మున్న పార్టీ బీజేపి పార్టీ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే దళిత ముఖ్యమంత్రిని చేస్తాం అనీ ప్రకటించి రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇచ్చిన మాటని గాలికి వదిలేసి కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నామని అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకురాలు పద్మ వీరపనేని, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బాల్‌రాజ్‌యాదవ్



బాల్‌రాజ్‌యాదవ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే

దుండిగల్, నవంబర్ 1 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ బహాదూర్‌పల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ అకినబోయిన బాల్‌రాజ్‌యాదవ్ బుధవారం బిఆర్ఎస్‌లో చేరారు. గండిమైసమ్మలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వవిప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌లు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా బాల్‌రాజ్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై పార్టీ చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు శంబీపూర్ క్రిష్ణ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో అన్నిసంఘాల మద్దతు కాంగ్రెస్‌కే : రోహిన్‌రెడ్డి



బ్రాహ్మణ సంఘాల నేతలను కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 1,ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో అన్నిసంఘాలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నాయని అంబర్‌పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి తెలిపారు. బుధవారం నియోజవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న బ్రాహ్మణ ఇతర సంఘాల నేతలను కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. అన్ని సంఘాల నేతలు సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అంబర్‌పేట్‌పై కాంగ్రెస్ జెండా ఎగిరి తీరుతుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ ఎంపి వి.హనుమంతరావుల ఆశయాన్ని నిజం చేస్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో నర్సింగరావు, కె.ఎస్.ఎన్ మూర్తి, కె.విసుబ్బారావు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయి : ఆదం సంతోష్



అడ్డగుట్ట ఏసిఎస్ నగర్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్

అడ్డగుట్ట,నవంబర్ 1 ప్రభాతవార్త: తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. బుధవారం అడ్డగుట్ట డివిజన్‌లోని ఆజాద్ చంద్రశేఖర్ నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఈ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 యేండ్ల నుంచి సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన పద్మారావు గౌడ్ ఆస్తులు సంపాధించు కోవడం తప్పా అభివృద్ధి చేపట్టలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ రత్నకుమారి, ఎన్.ఎస్.యు.ఐ.రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట రాజుసాగర్, శాస్త్రీ, పాల్గొన్నారు. ఆదం సంతోష్ పాదయాత్రకు అనూహ్యస్పందన లభించింది.

## 1వ వార్డులో లాస్య పాదయాత్రకు అనూహ్యా స్పందన



బోయిన్‌పల్లి 1వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య, జక్కుల మహేశ్వర్ రెడ్డి

కంటోన్మెంట్, నవంబర్ 1 ప్రభాతవార్త: కంటోన్మెంట్‌లో కారు గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. మంగళవారం రాత్రి కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్, జయ నగర్ పరిసర ప్రాంతాల్లో పాదయాత్ర జరిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి అనూహ్యస్పందన లభించింది. స్థానికులు లాస్యకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. కారు గుర్తుకే ఓటు వేస్తామని స్థానికులు హామి ఇచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అజయ్, రంగ రవిందర్ గుప్త,ప్రభుగుప్త పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డికి అనుకూలంగా వరుసగా ఏకగ్రీవ తీర్మాణాలు



ఏక గ్రీవ తీర్మాణ పత్రాన్ని బిఎల్ఆర్‌కు అందజేస్తున్న నాచారం ఓల్డ్ విలేజ్ సీనియర్ సిటిజన్స్

నాచారం, నవంబర్ 1 ప్రభాతవార్త: నాచారం ఓల్డ్ విలేజ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరి వారు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులమై బిఎల్ఆర్‌కు మద్దతు తెలుపుతున్నామని వారు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేని ఫెస్టో పట్ల తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్‌ను గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. వారికి బీఎల్ఆర్ కృతజ్ఞతలు చెప్పారు.

## ఇళ్లను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్,నవంబర్ 1,ప్రభాతవార్త: అక్రమంగా తమ ఇండ్లను కూల్చివేశారని పలువురు బాధితురాలు ఆరోపించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం రేగుర్తిలో ఏళ్ల నివసిస్తున్న తమ ఇండ్లను కొంతమంది రాజకీయ నేతలు అక్రమంగా కూల్చివేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో 35మంది బాధితులు ముస్లిం మైనార్టీ వర్గానికే చెందినవారేనని గంగుల కమలాకర్ అనుచరులే తమ ఇండ్లను కూల్చివేశారని ఆరోపించారు. ఫితామా బేగం, మేరాజ్ సుల్తానాబేగం, ఫారిక్ సిద్దిక బేగం, అస్మా బేగం, షాహిన్ బేగం, అజుమ్ అమీన్ బేగం పాల్గొన్నారు.

## ఉద్యోగాలను భర్తీ చేస్తామని అన్ని రాజకీయ పార్టీలు చెప్పాలి

### తెలంగాణ జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం డిమాండ్

సైఫాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త: పేద ప్రజల, నిరుద్యోగుల, ఉపాధ్యాయుల, కాంట్రాక్ట్ సిబ్బంది డిమాండ్లను అమలు చేస్తామని అన్ని రాజకీయ పార్టీలు తమ, తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి (టి-జెఎసి) చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు కొత్త రేషన్ కార్డులు పంపిణి చేయకుండా అన్యాయం చేసిందని ఆరోపించారు. 2014 నుంచి నేటి వరకు రాష్ట్రంలో ఎంత మంది జన్మించారో వారి పేర్లను రేషన్ కార్డులో చేర్చడం, ఎంత మంది చనిపోయారో వారి పేర్లును రేషన్ కార్డుల నుంచి తొలగించడం చేయకుండా ఉందని, రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 2200 అధ్యాపక పోస్టలను భర్తీ చేయాలన్నారు.

## ఖైరతాబాద్‌లో విజయంపై ఎవరి ధీమా వారిదే

ఖైరతాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త: ఖైరతాబాద్‌లో తామంటే తామే విజయం సాధిస్తామని ముగ్గురు అభ్యర్థులు, ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ తరపున దానం నాగేందర్, కాంగ్రెస్ నుంచి పి.విజయారెడ్డి, బిజెపి నుంచి చింతల రాంచంద్రారెడ్డిలు బరిలో ఉన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మానిఫెస్టో వంటివి అభ్యర్థి దానం నాగేందర్ తన విజయానికి దోహదపడతాయంటున్నారు. అదే విధంగా కాంగ్రెస్ నుంచి పోటీ బరిలో ఉన్న అభ్యర్థి పి.విజయారెడ్డి కూడా గ్యారంటీలతో తమ నేతలు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముందు చూపు సమాలోచిస్తూ రాబోయే రోజుల్లో గ్యారంటీ కరపత్రాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం సాగిస్తున్నారు. తమ వెంట మహిళలు, యువత, అభిమానులు (పిజెఆర్) ఉన్నారని చెబుతున్నారు. మరోవైపు బిజెపి తరపున పోటీ బరిలో ఉన్నటువంటి చింతల రాంచంద్రారెడ్డి అందరితో మమేకంగా ఉంటూ అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటున్నారు.

## బీఆర్ఎస్ విజయం ఖాయం: పద్మారావు గౌడ్



పద్మారావు గౌడ్‌కు హారతి పడుతున్న మహిళలు

సికింద్రాబాద్, నవంబర్ 1 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్‌లోని కాలనీలు, బస్తీల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావు గౌడ్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. డివిజన్‌లోని వారాసిగూడ, కౌసర్ మసీద్, పుల్లయ్యబావి, ఎల్. నారాయణ నగర్, మారుతిస్ట్రీట్ తదితర ప్రాంతాల్లో పాదయాత్రను నిర్వహించారు. ఓటర్లను కలుస్తూ వారిని పలకరిస్తూ ఓట్లువేసి తమను గెలిపించాలని అభ్యర్థించారు. పద్మారావు గౌడ్‌కు స్థానికులు బ్రహ్మరథం పట్టి ఘనంగా స్వాగతం పలకడంతో పాటు ఎన్నికల్లో తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అన్ని పథకాల అమలు సాఫీగా సాగుతోందని, లబ్దిదారుల ఎంపికలో కూడా పారదర్శకంగా వ్యవహరిస్తూ దళారీల ప్రమేయాన్ని పూర్తిగా నివారిస్తున్నామని తెలిపారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్‌లు శైలజ, సామలహేమ, ప్రసన్నలక్ష్మీ, సునిత, నేతలు కిషోర్‌కుమార్, కిరణ్‌కుమార్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్ర గౌడ్, ఇక్బాల్ ఇతర నేతలు పాల్గొన్నారు.

## దైవమూర్తి తల్లి రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిది

### ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బంగారయ్యశర్మ



నిర్మలను మాతృమూర్తి పురస్కారంతో సత్కరిస్తున్న బంగారయ్యశర్మ, దేవసేన, రఘుకిరణ్

నాంపల్లి, నవంబరు 1 ప్రభాతవార్త : కనిపించే దైవమూర్తి తల్లి రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిదని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బంగారయ్యశర్మ ప్రబోధించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ప్రముఖ సంస్థ సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మాతృదేవోభవ పేరిట మాతృమూర్తులకు నృత్యసంగీత నీరాజనంలో నాట్యగురువు రేణుక శిష్యురాలు స్వాతిక కూచిపూడి నృత్యం, బాలకామేశ్వరరావు గురుస్వామి పేరిడి పాటలతో మాతృవందనం కావించగా తదుపరి జరిగిన సభాకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బంగారయ్యశర్మ తల్లి విశిష్టతను సవివరపరుస్తూ శక్తిస్వరూపిణి అయిన అమ్మవారు అందరికీ మాతృమూర్తేనని అన్నారు. సంస్థ అధ్యక్షురాలు కళాస్రవంతి డా. దేవసేన తన మాతృమూర్తి పేరిట 27 సంవత్సరాలుగా మహోన్నతంగా నిర్వహిస్తున్న అపురూప కార్యక్రమంలో బంగారయ్యశర్మ డా. దేవసేన, విశిష్ట అతిథులు రామసత్యనారాయణ, రఘుకిరణ్, శామ్యూల్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి తదితరులతో కలిసి ప్రముఖ సామాజిక సేవకురాలు ఇ.నిర్మలను ఘనంగా సత్కరించి మాతృమూర్తి పురస్కారాన్ని ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపారు.

## చంద్రబాబుకు బెయిల్ రాకతో.. పార్టీ వర్గాల్లో హార్షాతిరేకాలు



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదలతో సంబరాలు చేసుకున్న అభిమానులు

సైబరాబాద్ ప్రతినిధి, నవంబర్ 1 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు బెయిలు మంజూరు కావడంతో తెలుగుదేశం పార్టీ నేతల్లోనూ, ఆయన అభిమానుల్లోనూ హార్షాతిరేకాలు మిన్నంటాయి.చంద్రబాబుకు బెయిల్ రావడంతో శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని మదీనాగూడ రామకృష్ణ నగర్‌లో చంద్రబాబు నాయుడు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. బాబుకు జేజేలు పలుకుతూ కాలనీలో ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడళ్ల వద్ద టపాసులు కాల్చారు. ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని, బాబు త్వరలోనే కడిగిన ముత్యంలా అన్ని కేసుల నుంచి బయటపడతారని ఆయన అభిమానులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరపనేని వీరభద్రరావు, సురేంద్ర, నాగేశ్వరరావు, రవిచంద్ర, ప్రభాకర్, భీర శ్రీనివాస్,బాలకృష్ణ,శ్రీదేవి, ఉమారావు, రవి,ప్రసాద్, సుధ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి: కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట, నవంబర్ 1 ప్రభాతవార్త: గుడ్‌మార్నింగ్ కుత్బుల్లాపూర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిల్‌కౌంటి, మైటాస్‌వాసులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మకంతో అవకాశం ఇవ్వండి అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు.



హిమాయత్‌నగర్‌లో పాదయాత్ర చేస్తున్న చింతల రామచంద్రారెడ్డి, సదానంద్ తదితరులు

## హిమాయత్‌నగర్‌లో బిజెపి నేతల పాదయాత్ర

సైఫాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త: ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి బుధవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లో బూత్‌స్థాయి కార్యక్రమంలో భాగంగా గోవా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు సదానంద్ తనవాడేతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. దత్తాత్రేయనగర్, ఆదర్శబస్తీ తదితర ప్రాంతాలలో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి గడప, గడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ఓటర్లుకు పంపిణి చేస్తూ విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రజా సేవయే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని మీబిడ్డగా ఆశీర్వదించి కమలం గుర్తుకే ఓటు వేసి అత్యధిక మేజారిటితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పాదయాత్రలో బిజెపి నాయకులు కేశబోయిన శ్రీధర్, నర్సింగ్‌ముదిరాజ్, పి.ప్రసాద్, విజయ్‌తులసి, మాధవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల ఆత్మగౌరవం కోసమే సునామీ పార్టీ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న భూపాల్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, నవంబర్ 1,ప్రభాతవార్త: బిసిల ఆత్మగౌరవం కోసమే "అఖిలభారత వెనబడిన ప్రజల సునామీ పార్టీ" అవిర్భవించిందని ఆపార్టీ జాతీయ అధ్యక్షులు సిహెచ్.భూపాల్‌గౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమపార్టీ విధివిధానాలపై రూపొందించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా బిసిలకు రాజ్యాధికారం దక్కే పరిస్థితి లేదన్నారు. బిసిలు,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలను పార్టీలు ఓటుబ్యాంకుగా వాడుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మెజార్టీ ప్రజలైన బిసిలపై కేవలం 14శాతం ఉన్న ఓసిలు అధిపత్యం చెలాయించంటమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసిల ఆత్మగౌరవం పెంపొందించేందుకే తాను ఈపార్టీని స్థాపించానని తమపార్టీలో అత్యధికస్థానాలను బిసిలకు ఇచ్చి ప్రోత్సమిస్తామని భూపాల్‌గౌడ్ పేర్కొన్నారు.

## కానరాని కాంగ్రెస్, బిజెపి నేతలు

నార్సింగి, నవంబర్ 1 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులు ప్రచారంలో దూసుకు పోతుంటే కాంగ్రెస్, బిజెపిలు ఇంకా ప్రచారం ప్రారంభించలేదు. కాంగ్రెస్ పార్టీ గతంలో పోటీ చేసిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను కాదని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్‌కు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వడంతో బండ్లగూడ కార్పోరేషన్‌లోని కాంగ్రెస్ నాయకులంతా స్తబ్దుగా ఉన్నారు. ఎక్కడా హడావుడి చేయడం లేదు. గత నెల వరకు హాత్‌సే హాత్ జోడో యాత్రలో హుషారుగా పాల్గొన్న నాయకులు ఇప్పుడు మిన్నకుండడంతో క్యాడర్‌లో అయోమయం నెలకొంది. త్వరలోనే అంతా సర్దుకుంటుందని, ప్రచారం చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నేతలు పేర్కొంటున్నారు. ఇక బీజేపి పరిస్థితి ఘోరంగా ఉంది. ఇప్పటి వరకు అభ్యర్థిని ప్రకటించకపోవడం, ఎవరికి అవకాశం దక్కుతుందోనని అందరూ పార్టీ కార్యాలయం, రాష్ట్ర నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. ఎప్పుడు అభ్యర్థిని ప్రకటిస్తారో, ఎప్పుడు ప్రచారం చేస్తారోనని బిజెపి కార్యకర్తలు ఎదిరి చూస్తున్నారు. రెండు రేజుల్లోనే నామినేషన్ల పర్వంకు తెరలేవనుండగా బిజెపిలో చడీచప్పుడు లేకపోవడంతో క్యాడర్ పక్క పార్టీల వైపు వెళ్లే ప్రమాదం పొంచి ఉంది

## శేరిలింగంపల్లిలో భారీగా కాంగ్రెస్ గూటికి చేరుతున్న నేతలు



కాంగ్రెస్‌పార్టీలో చేరిన యువకులకు పార్టీలోనికి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి, నవంబరు 1 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీలో రోజురోజుకు వలసలు పెరుగుతున్నాయి. ఆయా పార్టీల నుంచి నాయకులు కార్యకర్తలు, జగదీశ్వర్‌గౌడ్ అభిమానులు హస్తం గూటికి చేరుతున్నారు. శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, ఫాయాజ్,నర్సింగ్, రాములు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ కండువా కప్పి వారిని పార్టీలోనికి ఆహ్వానించారు. వీరితో పాటు హైదర్‌నగర్ డివిజన్‌లోని ముఖ్య నాయకులు వెంకటేశ్‌యాదవ్, రాజిరెడ్డి,యాదగిరి గౌడ్,అర్జున్,విష్ణు,రాములు, శ్రీను,రాంబాబు,అబ్దుల్, సుందర్‌రాజు, సిహెచ్ వెంకయ్య, మాణిక్యం,బాలకృష్ణ, సూర్య నారాయణ,కిరణ్,ఎండి జలీల్‌లు ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా బిసి అభ్యర్థులను గెలిపించాలి

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ, గుజ్జకృష్ణ

హైదరాబాద్, నవంబర్ 1,ప్రభాతవార్త: పార్టీలతో సంబంధం లేకుండా గెలిచే అవకాశాలు ఉన్న బిసి అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ బిసిసంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ తో లిసి మాట్లాడారు. ఈసందర్భంగా సంత్యనారాయణ మాట్లాడుతూ బిసికులాల జనగణన , చట్టసభల్లో బిసి రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్లలో బిసికోటా, దరఖాస్తు చేసినవారందరికీ ఫీజుల రియంబర్స్‌మెంట్, విదేశీ విద్యానిధి వంటివి పార్టీమెనిఫెస్టోలోపెట్టిన పార్టీలకే వేసే ఓటులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే బిసిలను హేలన చేసిన సిఎం కెసిఆర్, బిసిముఖ్యమంత్రి అవసరం లేదన్న కెటిఆర్‌లకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ముఖ్యంగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ సెంటిమెంట్లలో అధికారాన్ని తిరిగిపొందాలని దొరలు తమ పాతఅలవాట్లతో బౌతికదాడులు, వంటివి సృష్టిస్తారని వాటిపట్ల బిసినాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండలన్నారు. ఈసమావేశంలో అనంతయ్య, నందగోపాల్, పగిళ్ల సతీషన, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్‌పురలో బిజెపి విజయం కోసం కృషి చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సంరెడ్డి సురేందర్‌రెడ్డి,బహదూర్‌పుర నియోజకవర్గం బిజెపి అభ్యర్థి వై.నరేష్

చార్మినార్,నవంబరు 1 ప్రభాతవార్త : బహదూర్‌పుర నియోజకవర్గంలో బిజెపి విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కలిసి సమిష్టిగా కృషి చేయాలని భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. పాతబస్తీ అలియాబాద్‌లో బుధవారం భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, బహదూర్‌పుర నియోజకవర్గం బిజెపి అభ్యర్థి వై.నరేష్‌తో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఎన్నికల ప్రచార రధాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులుకార్యకర్తలు మనస్పర్థలు విడిచి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి పార్టీ విజయం కోసం పాటు పడాలని తెలిపారు. బహదూర్‌పుర నియోజకవర్గం బిజెపి అభ్యర్థి వై.నరేష్ మాట్లాడుతూ బహదూర్‌పుర నియోజకవర్గంలో నాయకులమంతా కలిసి కట్టుగా పార్టీ కోసం పని చెద్దామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు డి.ఆనందగుప్తా,రాష్ట్ర బిజెపి ఎస్‌సి మోర్చ ఉపాధ్యక్షులు నందరాజ్,భాగ్యనగర్ జిల్లా ఓబిసి మోర్చ అధ్యక్షులు పి.లక్ష్మణ్,బహదూర్‌పుర నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఎన్.ప్రశాంత్,దూద్‌బౌలి డివిజన్ అధ్యక్షులు నిరంజన్ కుమార్,కిషన్‌బాగ్ డివిజన్ అధ్యక్షులు అర్జున్,బిజెపి నాయకులు పవన్ కుమార్, అభిలాష్ ముదిరాజ్,పవీణ్ యాదవ్,లావణ్య,దయానంద్‌లు పాల్గొన్నారు.

## బండ్లగూడ కార్పొరేషన్‌లో జోరుగా సాగుతున్న బిఆర్ఎస్ ప్రచారం

### ఎక్కడా కనిపించని కాంగ్రెస్, బిజెపి నాయకులు





బండ్లగూడ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు ఓట్లు వేయాలని ప్రచారం చేస్తున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ తదితరులు

నార్సింగి, నవంబర్ 1 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగిర్ కార్పోరేషన్‌లో మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిల నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతుంది. బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వారం రోజులుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉదయం 7.గంటల నుంచి రాత్రి 8.గంటల వరకు బిఆర్ఎస్ అధ్యక్షుడు గోకరి సురేష్‌గౌడ్‌తో పాటు సీనియర్ నేతలు నాగరాజు, పాపయ్య యాదవ్, ఖాజా, అంతారం నరేష్, మల్లేష్ యాదవ్ కార్పోరేటర్లు, తలారి చంద్రశేఖర్, పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, పద్మావతి పాపయ్య తదితరులు గడప గడపకు వెళ్లి బిఆర్ఎస్ చేసిన సంక్షేమాభివృద్ధి పతకాలు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. కరపత్రాలు పంచుతూ, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మీ, సీఎం సహాయ నిధి, కేసీఆర్ కిట్లు, రైతు బంధు, రైతు భీమా పతకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ నాయకులకు అండగా నిలువాలని పిలుపునిస్తున్నారు. పిలిస్తే పలికే నేతగా ఉంటూ 15.సంవత్సరాలుగా రాజేంద్రనగర్ నియోజకవర్గంను రాజధాని హైదరాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేసిన ప్రకాశ్‌గౌడ్‌కు ఓట్లేసి బండ్లగూడ కార్పోరేషన్ నుంచి భారీ మెజారిటీ ఇద్దామని పేర్కొంటున్నారు.

## 119 స్థానాల్లో రాష్ట్రీయ మరాఠా పార్టీ పోటీ


అభివాదం తెలుపుతున్న పార్టీ నాయకులు

సైఫాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పది లక్షల మంది మరాఠాలు ఉన్నారని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో తొలిసారిగా పోటీ చేస్తున్నామని రాష్ట్రీయ మరాఠా పార్టీ ప్రకటించింది. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు అంకుష్‌శివాజీ రావ్ పాటిల్ మాట్లాడుతూ నాంపల్లి నియోజకవర్గం నుంచి శివాజీరావ్‌బెల్కోని, గోషామహల్ నుంచి నందకుమార్ తంబ్లోలే పోటీ చేస్తారని, ఈ నెల 8వ తారీఖున మొత్తం అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామన్నారు. మరాఠాలు కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపు ఓటమిలను నిర్ణయించే స్థాయిలో ఉన్నారని తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఉచితంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందిస్తామని, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలైన నీరు, రోడ్లు, విద్యుత్ వంటి తదితర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు సూర్యకాంత్ సయాద్రి మహారాజ్, అమర్‌జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్


గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

మెహిదీపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త : కార్వాన్‌లోని గౌడ కులస్తుల అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్థానిక ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కార్వాన్ మొఘల్‌కా నాలా వద్ద ఓ ఫంక్షన్ హాల్‌లో కార్వాన్ గౌడ సంఘం నాయకులు గోద వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులస్తుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ పాల్గొని మాట్లాడారు. తనకు స్నేహితులు గౌడ కులస్తులు ఎక్కువగా ఉన్నారని, వారు కూడా అనేక కష్టాలు ఎదుర్కొని జీవితంలో రాజకీయంగా స్థిరపడ్డారని గుర్తు చేశారు. గౌడ కులస్తులు ఎదుర్కొనే సమస్యలు తనకు తెలుసునన్నారు. సమావేశంలో బిఆర్‌ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్, లంగర్‌హౌస్, నానల్‌నగర్ కార్పొరేటర్లు మహ్మద్ నసీరుద్దీన్, వజీ ఉజ్జమా సిద్దికి, బిఆర్‌ఎస్ పార్టీ కార్వాన్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ముత్యాల భాస్కర్, కార్వాన్ గౌడ సంఘం ప్రతినిధులు కొత్త నవీన్‌గౌడ్, నీలకంఠం గౌడ్, బుర్ర భాస్కర్‌గౌడ్, నరేష్‌గౌడ్, రామక్రిష్ణగౌడ్, వేణుగౌడ్ గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవతరం రచయితలు ముందుగా సమాజం సాహిత్యాన్ని చదవాలి

నాంపల్లి, నవంబరు 1 ప్రభాతవార్త : నవతరం రచయితలు ముందుగా సమాజం, సాహిత్యాన్ని సంపూర్ణంగా చదివిన తర్వాతే రచనలు చేయాలని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సలీం సూచించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఏర్పాటు చేసిన నేను నా రచనలు అనే కొత్త కార్యక్రమంలో సలీం తొలిప్రసంగం చేస్తూ కటిక పేదరికం, ఎన్నో ఇబ్బందులు, సమస్యలను ఎదుర్కొంటూ కష్టపడి చదివి ప్రాథమికస్థాయి నుండి పీజి వరకు ప్రతిభావంతునిగా రాణించడం వల్లనే వ్యక్తిగా, రచయితగా ఉన్నత స్థానానికి చేరుకున్నానని, 1980లో మనిషి అనే తొలికథతో రచనలు ప్రారంభించి ఇప్పటివరకు 300లకు పైగా కథలు వ్రాసి 12 సంపుటాలుగా ముద్రించానని, 30 నవలలు వెలువరించానని, అనేక రచనలు ఇతర భాషల్లోకి అనువాదం కావడమే కాకుండా ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకోగలిగానని వివరించారు. సలీం జీవితపాఠాలే గొప్ప రచయితగా మలచాయని, సమాజంలో అణగారిన వర్గాలకు గొంతునిచ్చిన రచనలు వెలువడ్డాయని పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు.

## నార్సింగిలో ప్రకాశ్‌గౌడ్‌కు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం


నార్సింగి మున్సిపల్ పరిధిలో ప్రకాశ్‌గౌడ్‌కు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మ

నార్సింగి, నవంబర్ 1 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ బిఆర్‌ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గండిపేట మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మ ఓటర్లను కోరారు. నార్సింగి మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాలలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌమ్యుడు, ప్రజల సమస్యల పట్ల వేగంగా స్పందించే నేత ప్రకాశ్‌గౌడ్‌ను మరోమారు ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపితే మన ప్రాంతాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. కుగ్రామాలుగా ఉన్న గండిపేట మండలం హైటెక్ సిటీని తలదన్నేలా అభివృద్ధి కావడంలో మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ల కృషి దాగుందన్నారు. కార్పోరేట్ సంస్థలు, అంతర్జాతీయ స్థాయి ఐటీ సంస్థలు మన మండలానికి రావడంతో మన ప్రాంతంలోని భూముల విలువలు వంద కోట్లకు పెరిగిందని, దీంతో మన ప్రాంత ప్రజలకు చాలా మేలు జరిగిందన్నారు. నిత్యం మన బాగు కోసం కష్టపడే నాయకుడు ప్రకాశ్‌గౌడ్‌కు అండగా నిలుద్దామని, ఓట్లు వేసి ఆశీర్వదిద్దామని రామేశ్వరం నర్సిహ్మ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్‌ఎస్ నేత నీలేష్‌దూబే తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్సే: అరికెపూడి గాంధీ


మాదాపూర్‌లో ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్,బీజేపీ నాయకులు

శేరిలింగంపల్లి, నవంబర్1(ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కూడా అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ పార్టీయేనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ ధీమా వ్యక్తం చేశారు. శేరిలింగం పల్లి నియోజక వర్గం లోని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్‌కు చెందిన కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు,యువకులు బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ పార్టీ కండువాకప్పి యువకునలు బీఆర్‌ఎస్‌లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. యువకులంతా బీఆర్‌ఎసవైపే ఉన్నారని, పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలని ఆయన అన్నారు. యువత విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్,డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్డ శ్రీనివాస్‌యాదవ్, పార్టీ నాయకులు సాంబశివరావు, బాబుమియా,లియకత్, ఖాసీం, అబ్దుల్,రహ్మాన్,బాబుబాయ్,మియన్, పటేల్ బాబు,బృందరావు, ఖలీం,ఖాజా కార్యకర్తలు, అభిమానులు, వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎగిరేది గులాబి జెండానే : ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

జగద్గిరిగుట్ట, నవంబర్ 1 ప్రభాతవార్త: జగద్గిరిగుట్టలోని ఎంకెఆర్.గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజాశీర్వాద సభకు ప్రభుత్వవిప్, మేడ్చల్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ ఎన్నికల ఇన్‌చార్జీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం, సుపరిపాలనతో చేపట్టిన మిషన్‌భగీరథ ద్వారా మంచినీటి సరఫరా, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు, మౌళికవసతుల కల్పన వంటి అభివృద్ధి పనులకు ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రం ఆవిర్భవించిన తొమ్మిదేళ్ళ కాలంలో ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారన్నారు. బిఆర్‌ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పోరేటర్ జగన్, అధ్యక్షులు అశోక్, సీనియర్ నాయకులు రషీద్, మారయ్య, వేణుయాదవ్, బాబుగౌడ్, జైహింద్, అలీ, దాసు, విఠల్ తదితరులతో పాటు పెద్దసంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : కొంతం దీపిక



కంటోన్మెంట్,నవంబర్ 1 ప్రభాతవార్త: అన్నిదానాలో ్ల కన్న అన్నదానం గొప్పదని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లి 2బిహెచ్‌కెలో అమ్మవారి ఒడి బియ్యంతో అన్న ప్రసాదాన్ని పేదలకు అందజేశారు.

## బిఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్సీ కనుకుల జనార్ధన్‌రెడ్డి

కంటోన్మెంట్,నవంబర్ 1 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ ్,కాంగ్రెస్ పార్టీ జాతీయ సేవాదళ్ కోశాధికారి కనుకుల జనార్ధన్ రెడ్డి బుధవారం బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పార్టీలో అవగాహన లేని వ్యక్తులకు టికెట్లు ఇచ్చినందుకు, ఆ పార్టీలో క్రమశిక్షణ లేనందుకు, సీనియర్లకు గుర్తింపు లేనందుకు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిని మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. మంత్రి మల్లారెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు కనుకుల తిరుపతిరెడ్డి, కె.పద్మారెడ్డి, యుగంధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అక్షిత్ రెడ్డి, సింగిరెడ్డి, మోహన్‌రావ్ పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ గెలుపే ధ్యేయంగా పని చేయాలి: మేయర్ కొలన్ నీలారెడ్డి


నాయకులతో మేయర్ నీలారెడ్డి

నిజాంపేట, నవంబర్ 1 ప్రభాతవార్త: నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ బిఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీమ్ నియమితులయ్యారు. ఈసందర్భంగా మేయర్ నీలారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్‌ఎస్ అభ్యర్థి కెపి.వివేకానంద్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం రాజు, సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, సిద్దిక్, జహంగీర్, మల్లికార్జున్, భారతి, చంద్రయ్య, రామనర్సయ్య, పాపయ్య, నర్సింగ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక పక్షపాతి సిఎం కేసిఆర్

ఎమ్మెల్యే వివేకానంద్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల, నవంబర్ 1 ప్రభాతవార్త: సుభాష్‌నగర్ డివిజన్ పరిధి ఓంజెండా వద్ద తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మికుల ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి ఎన్నో సంస్కరణలకు చేస్తూ వారి అభ్యున్నతి కోసం పాటుపడిందన్నారు. నియోజకవర్గం పరిధిలోని అనేక పరిశ్రమలలో యాజమాన్యంతో చర్చించి కనీస వేతనాలతో పాటు కార్మికుల డిమాండ్లను నేరవేర్చామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, యూనియన్ అధ్యక్షులు మల్యాద్రి, ఉపాధ్యక్షులు రాము, ప్రధాన కార్యదర్శి రాఘవ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటీవ్ చైర్మన్ మన్నే రాజు, నాయకులు ఎంఎస్.వాసు, పండరి, డా.హుస్సేన్, యాదగిరి పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలి

కొలన్ హన్మంత్‌రెడ్డి


పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్న హన్మంత్‌రెడ్డి

జీడిమెట్ల, నవంబర్ 1 ప్రభాతవార్త: గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంను పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అనంతరం దస్తగిరిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా షిర్డి సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు


బోరబండ స్వరాజ్‌నగర్ శ్రీహరిహర క్షేత్రం శ్రీషిర్డి సాయిబాబా 28వ వార్షికోత్సవ వేడుకల్లో పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటి చైర్మన్ కల్వల సత్యనారాయణ రావు

యూసుఫ్‌గూడ, నవంబరు 1, ప్రభాతవార్త : బోరబండ స్వరాజ్‌నగర్‌లోని శ్రీ హరిహర క్షేత్రం శ్రీషిర్డి సాయిబాబా 28వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంచామృత అభిషేకం, స్వామి వారికి పూలతో అలంకరణ, హారతి, భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ కల్వల సత్యనారయణ రావు మాట్లాడుతూ ఆలయంలో కల్యాణ మండపం నిర్మాణ చేపట్టడం జరిగిందని దాతలు ముందుకు వచ్చి తమకు తోచినంత విరాళాలు ఇస్తూ సహకరించాలని కోరారు.

## దోభిఘాట్ నిర్మాణానికి కృషి : కార్పొరేటర్ రావుల శేషగిరిరావు

జీడిమెట్ల, నవంబర్ 1 ప్రభాతవార్త: గాజులరామారం డివిజన్ పరిధిలోని బతుకమ్మబండ, దేవేందర్‌నగర్, గాలిపోచమ్మబస్తీ, రావినారాయణరెడ్డినగర్ తదితర కాలనీలకు చెందిన రజకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్ రావుల శేషగిరిరావును కలిసి విన్నవించారు. దోభిఘాట్ లేకపోవడం వలన క్వారీల వద్ద బట్టలు ఉతుకుతూ ప్రమాదాలకు గురువుతున్నామని పేర్కొన్నారు.


VAARTHA CLASSIFIEDS

**LOST**

★ I, MADAPU CHANDRA SHEKHAR, S/o.M.Bonthappa R/o. 5-3-208/209, Jeera, Sec'bad, T.S. while I am Renovating my House I Misplaced my Dr.Reddy's Laboratories Ltd. share certificate No.22767 Folio No.M01185 & Share 108 if any found Plz Cont: 9246103789.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## ప్రజలను మోసం చేసిన బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు ప్రజలే బుద్ధి చెప్పాలి

ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్


ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీ, ముషీరాబాద్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్

ధర్నాచౌక్, నవంబర్1, ప్రభాతవార్త: అమలుకు నోచుకోని హామీలతో ప్రజలను మోసం చేసిన బీజేపీ బీఆర్‌ఎస్ పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ హనుమానన దేవాలయం నుండి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏదైతే ఉందో అదే ఇప్పటికీ నడుస్తోంది తప్ప బీఆర్‌ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. ముషీరాబాద్‌లో సైతం రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ, హైటెన్షన్ వైర్లు తదితర పనులన్నీ తాను ఎంపీగా ఉన్నప్పుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నప్పుడే జరిగిందని అన్నారు. ప్రజల నుండి కూడా స్పందన బాగుందని, ఈరోజు అందుకే బీజేపీ నుండి కూడా చాలా మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారంలో మాజీ కార్పొరేటర్‌లు కల్పనా యాదవ్, వాజిద్‌హుస్సేన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు న్యాయం చేసేది బీఆర్‌ఎస్ ప్రభుత్వం

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, నవంబర్ 1, ప్రభాతవార్త: అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే ప్రభుత్వం బీఆర్‌ఎస్ మాత్రమేనని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పష్టం చేశారు. బుధవారం భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, మైనారిటీ కమిటీ రాష్ట్ర నాయకులు రహీంల సంయుక్త ఆధ్వర్యంలో ఏక్‌మినార్ వద్ద వివిధ పార్టీలకు చెందిన కొందరు ముస్లింలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ముఠా గోపాల్ మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా బీఆర్‌ఎస్ పార్టీ పనిచేస్తోందని, బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది బీఆర్‌ఎస్ పార్టీలోకి రావటం శుభపరిణామమని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాకముందు భోలక్‌పూర్ పరిస్థితి ఎలా ఉండేదో అందరికీ తెలిసినదేనని, మురుగు నీటిలో కూర్చుని కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేశారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువనేత ముఠా జైసింహ, బీఆర్‌ఎస్ నాయకులు రెబ్బరామారావు, ఎస్.కె.షకిల్, యూసఫ్, ఆజీబాయి, అబుబాకర్, నషీరుద్దీన్, మహ్మద్ ఆశీం, తాజిత్, జునేద్‌బాగ్దాదీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు


కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్న కోట నీలిమ

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 1, ప్రభాతవార్త: ఓటమి భయంతోనే అన్ని పార్టీలు కలిసి తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. దమ్ముంటే నిజాలు చెప్పి గెలవాలని తప్పుడు ప్రచారం చేసే వ్యక్తుల నైతికతను ప్రజలు ప్రశ్నించాలని సూచించారు. సనత్‌నగర్ నియోజకవర్గంలోని బికేగూడలో ముస్లిం మైనార్టీకి చెందిన స్థానికులు దాదాపుగా 20మంది యువకులు, మహిళలు డాక్టర్ కోట నీలిమ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం బస్తీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ బారాస, బిజెపిలను గెలిపించాలని కొంతమంది నాయకులు కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. వారి కోసం తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## లాస్యను గెలిపించి కెసిఆర్‌కు బహుమతిగా అందిస్తాం : గజ్జెల నాగేశ్

కంటోన్మెంట్,నవంబర్ 1 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి లాస్య నందితను బారీ మెజార్టీతో గెలిపించి సిఎం కేసిఆర్‌కు బహుమతిగా ఇస్తామని కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌ఛార్జి, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తెలిపారు. బుధవారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి లాస్య విజయానికి కృషి చేస్తామన్నారు. సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి రాష్ట్ర ప్రజలు బిఆర్‌ఎస్ వైపే మొగ్గుచూపుతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో వంద సీట్లు బిఆర్‌ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## ముషీరాబాద్ డివిజన్‌లో బిఆర్‌ఎస్‌లోకి చేరికలు




ధర్నాచౌక్, నవంబర్ 1, ప్రభాతవార్త: ముషీరాబాద్ డివిజన్‌లోని ప్రేయర్‌పవర్ చర్చి వీధిలో బీఆర్‌ఎస్ మహిళా నాయకురాలు సంధ్యారాణి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ లో చేరారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యువనేత ముఠా జైసింహ, బీఆర్‌ఎస్ నాయకులు టి.సోమన్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నర్సింగ్ ప్రసాద్, ఆకుల అరుణ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, శివముదిరాజ్, ఎయిర్‌టెల్‌రాజు, దీన్ దయాళ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే బిఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి: మంత్రి

సంజీవరెడ్డినగర్, నవంబర్ 1, ప్రభాతవార్త : గడిచిన 10సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే తిరిగి బిఆర్‌ఎస్ పార్టీని పిలిపిస్తాయని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనువాస్ యాదవవ్ తెలిపారు. బుధవారం అమీర్‌పేటలోని ఎస్ఆర్‌టి, ముస్లీం బస్తీ, బాపు నగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. డప్పు చప్పుళ్ళ, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. తమకు అన్ని వేళల అండగా ఉంటూ మా సమస్యలను పరిష్కరిస్తున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను గెలిపించుకుంటామని తెలిపారు. బాపు నగర్‌లో సంత్ సేవాలాల్ జెండాను మంత్రికి అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ శేష కుమారి, డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి సంతోష్, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్‌రెడ్డి,కరుణాకర్ రెడ్డి, శ్రీనువాస్‌యాదవ్, బాపు నగర్ బస్తీ అధ్యక్షులు హరిసింగ్, నాయకులు గోపిలాల్ చౌహాన్, లక్ష్మమ్మ, లలితా చౌహాన్, సుమీత్‌సింగ్, ఉత్తమ్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మోతె శోభన్‌రెడ్డి

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

తార్నాక, నవంబర్ 1 ప్రభాతవార్త: దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి చేసిన వారిపై,హత్యాయత్నానికి ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి,బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి బృందం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటమి భయంతో కాంగ్రెస్ హత్యారాజకీయాలకు పాల్పడుతుందని మరలా ఇలాంటి కుట్ర రాజకీయాలకు పాల్పడితే బీఆర్‌ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. విపక్షాలు దమ్ముంటే ప్రజా క్షేత్రంలో తేల్చుకోవాలని హెచ్చరించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట, నవంబర్ 1 ప్రభాతవార్త: నిజాంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నిజాంపేట 11కెవి ఫీడర్ పరిధిలోని రత్నదీప్‌సూపర్‌మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 10:30గంల నుండి మధ్యాహ్నం 1:30 గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

### ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్ట్ మేనేజర్ బి.లత

కొంపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త: కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని ఉమామహేశ్వరకాలనీ, హైవిషన్, పజయ్, శివశివాని డిగ్రీ కళాశాల తదితర ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగంపై స్వీప్‌ఆక్టివిటీస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ లత మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 80ఏళ్ళు పైబడిన వారు దివ్యాంగులు ఇంటి వద్దనే ఓటు వేసేలా అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సురేష్‌రెడ్డి, మెప్మా కో-ఆర్డినేటర్ పద్మావతి, బిల్‌కలెక్టర్ సబిత, సిబ్బంది పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం


సమావేశంలో పాల్గొన్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పులిపాటి రాజేష్

చార్మినార్,నవంబరు 1 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండ విజయం సాధిస్తుందని బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు రాజేష్ ఆర్ నిర్మల్, కమలేష్ శెట్టిలు అన్నారు.దూద్‌బౌలిలో బుధవారం బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పులిపాటి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రతీ ఇంటికి చేరేలా చూడాలని తెలిపారు. సమావేశంలో నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పులిపాటి రాజేష్ కుమార్,టిపిసిసి కార్యదర్శి జి.కన్నయ్యలాల్,నాయకులు సూరిశెట్టి సుమంత్ కుమార్,ఎ.కృష్ణ పలువురు పాల్గొన్నారు.


IN THE COURT OF HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
AT: HYDERABAD.
S.A. No. 16 OF 2021

BETWEEN :
Sri. Dheeraj Kumar Ramagiri ... Petitioner
AND
Bank of Baroda,
Rep. by its authorized officer & another. ... Respondent

To: Respondents No. 2
2. Mr. Sheela Venkatesh, S/o Sri. Late Sheela Narayana, Aged about 49 years, Occ : Business, R/o H.No. 1-67, SMR-VHL 317, SMR Vinay Hi-lands, Miyapur, Hyderabad – 500 049.

It is informed to you, that my client above named applicant filed the above **SA No. 16 of 2021** before the Hon'ble Debt's Recovery Tribunal – II, Hyderabad against you and the same was posted on **04.12.2023** and the Hon'ble Tribunal directed to serve the notice to you. This is for your information and notice for your appearance. If you do not appear on that day i.e. 04.12.2023 the matter will be decided on merits.Hence this Notice.

(By order of the Hon'ble Debts Recovery Tribunal – II, HYDERABAD)

**D.RAGHAVULU**
ADVOCATE
# H.No. 2-19-55/1, Plot No.107
Road No. 1, Street No. 8,
Kalyanapuri, Uppal,
HYDERABAD 500013
**CELL 9247362430**
**Mail : raghavuluadvocate@gmail.com**

IN THE COURT OF THE HON'BLE III ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT.
AT: L.B. NAGAR
O.S. NO. 1368 OF 2016

BETWEEN:
**DEEVI RAMAGOPAL** ...PLAINTIFF
AND
**BOKKA ANJI REDDY AND OTHERS** ...DEFENDANTS

TO
3. **DUSHYANT REDDY** S/O BOKKA VITTAL REDDY, R/O. 2-73, INJAPUR VILLAGE, HAYATHNAGAR MANDAL, RANGA REDDY DISTRICT.
**(DEFENDANT NO.3)**

Sir,
Whereas the Plaintiff has filed the above suit for Perpetual Injunction against the Defendants. The Hon'ble Court posted the matter **on 17-11-2023 at 10-30 AM** for your appearance.
Therefore, you are requested to appear before the Hon'ble III Additional Senior Civil Judge, Ranga Reddy District, at L.B.Nagar **on 17-11-2023 at 10-30 a.m.** either in person or through Counsel duly instructed. Otherwise the matter will be heard and decided exparte in your absence.

("BY ORDER OF THE COURT")

**V. RANGA REDDY**
**ADVOCATE**
H.No.11-8-148 (Plot No.33 & 34)
Vikas Nagar, Saroornagar,
Hyderabad - 500 035.
(COUNSEL FOR THE PLAINTIFF)

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, AT SECUNDERABAD
O.S.NO.714 OF 2023

Between:
S.M.Sumathi and another ..Plaintiffs
AND
1. The M.R.O., Bowenpally
2. All Concerned. ...Defendants

**NOTICE**

Please take Notice that the above mentioned Plaintiffs have filed the above suit for Declaration them as Legal heirs of E.K.Rajan. The above matter is posted to **06/11/2023** for any objections for any body. If any person having objection, appear before the Hon'ble Court on **06/11/2023 at 10.30 A.M.**either in person or through an Advocate, duly instructed by the concern failing which the matter will be decided exparte.

//By order of court//

**K.RAJENDRAN,**
**B.SREEVAGDEVI**
Advocates
#301, Vishal Villa,
Methodist Colony, Near
Begumpet Metro Station,
Begumpet, Hyderabad-500016
**Cell.No.9440066644.**

# కాంగ్రెస్ పార్టీలో మరింత ఉపందుకున్న చేరికలు..
# చేరికలతో బేజారవుతున్న బిఆర్ఎస్ నాయకులు


పెద్దఅంబర్‌పేటలో అభివాదం చేస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి, నాయకులు

**హయత్‌నగర్, నవంబరు 1 ప్రభాతవార్త:** నాయకులు, కార్యకర్తలు నెలరోజుల పాటు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం ద్వారా అవినీతి బీఆర్ఎస్‌ను గద్దె దింపాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం పెద్దఅంబర్ పేటలోని ఇందిరా గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు పర్యాయాలు కాంగ్రెస్‌నుంచి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడంతో పార్టీశ్రేణులు ఎన్నో అవమానాలకు గురయ్యారని, అధికారపార్టీ ఎమ్మెల్యే, ఆయన అనుచరుల వేధింపులతో ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది మోసంతో గెలిచిన కిషన్‌రెడ్డిని ఈసారి ఇంటికి పంపడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ప్రభుత్వం పాలనపై వ్యతిరేకత ఉందని... బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలే దీనికి నిదర్శనమన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధంకి కృష్ణారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ గంట శ్రీనివాస్ రెడ్డి, పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరడం సంతోషకరమన్నారు. అదేవిధంగా మంచాల మండలం ఆరుట్ల గ్రామసర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వంలో సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యులుతోపాటు వెయ్యి మంది కాంగ్రెస్ పార్టీతో చేరారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఏదేమైనా బేధాభిప్రాయాలను వీడి అందరూ సమిష్టిగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఇబ్రహీంటపట్నంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడానికి కృషిచేయాలన్నారు. పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్లు చల్లూరి మురళీధర్‌రెడ్డి, పసుల రాజేందర్, పండుగుల జయశ్రీరాజు, చామ కృష్ణారెడ్డి, దండెం రాజశేఖర్‌రెడ్డి, సంజీవ పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశా... ఆశీర్వదించండి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, మరోసారి తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ ఉదయ్‌నగర్ కాలనీలో జరిగిన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటంకాలన్నింటిని అధిగమిస్తూ ఎస్ఎన్‌డిపి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రజల్లో ఉండి, పిలిస్తే పలికేవాడే నాయకుడని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, గజ్జల మధుసూధన్ రెడ్డి, కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, ఒరుగంటి వెంకటేష్, సుంకోజు కృష్ణమాచారి, ముడుపు రాజిరెడ్డి, రవి ముదిరాజ్, ముద్ద కళ్యాణ్, శ్రీనాథ్, ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**నాగోల్ డివిజన్‌లో...**

**ఎల్.బి.నగర్, ప్రభాతవార్త:** పార్కు సమస్య పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మార్నింగ్‌వాక్‌లో బాగంగా సుధీర్‌రెడ్డి నాగోల్‌డివిజన్ రాక్‌టౌన్ కాలనీ పార్కులో వాకర్స్ సభ్యులను కలిసి మాట్లాడుతూ పార్క్ కోర్ట్ కేసులో ఉండడంతో


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చొరవ తీసుకుని కేసు నుంచి విముక్తి చేసామని, పార్క్‌లో ఓపెన్ జిమ్స్ కూడా ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గన్నీ అన్ని రకాలుగా అభి వృద్ధి చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. కార్యక్రమంలో చెరుకు ప్రశాంత్‌గౌడ్, తూర్పాటి చిరంజీవి, మహేష్‌రెడ్డి, మాధవరెడ్డి, రాంరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఓటడిగే అర్హత తనకే ఉంది: సబితారెడ్డి


ఆత్మీయ సమ్మేళనంలో సబితారెడ్డిని ఆశీర్వదిస్తున్న వేద పండితుడు

**సరూర్‌నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గాన్ని కంటికి రెప్పలా చూసుకొని అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి బాటలు వేసిన తనకే ఈ ఎన్నికల్లో ఓటు అడిగే అర్హత ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని విజ్ఞానపురి కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ సంఘం వారు ఆమెను వేద పండితులచే మంత్రోచ్చారణలతో ఆశీర్వదింపజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అహర్నిశలు పని చేశాననీ అభివృద్ధి, సంక్షేమాన్ని నిరంతర ప్రక్రియగా చేశానని వివరించారు. ఇంకా చేయాల్సింది చాలా ఉందనీ అభివృద్ధిని, సంక్షేమాన్ని ముందు కూడా కొనసాగించేందుకు తనకు మరో సారి ఈ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని సబితారెడ్డి ప్రజలను కోరారు. కార్యక్రమంలో మేయర్ ముదావత్ దుర్గదీప్‌లాల్‌చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ ఇంఛార్జి రామిడి నర్సి రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## హింసా రాజకీయాలకు పాల్పడే వారిపై చర్య తీసుకోవాలి: సామ సుందర్‌రెడ్డి


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సామ సుందర్‌రెడ్డి

**సైదాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని హత్య చేయడానికి ప్రయత్నించి హింసా రాజకీయాలు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి బుధవారం సైదాబాద్ మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య ంలో హింసకు తావులేదన్నారు. హింసా రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్‌నాయకులపై కఠినచర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ద్వారా డిజిపిని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మెట్టు భాస్కర్‌రెడ్డి, దర్శనం నర్సింగ్‌రావు, చింతల శ్రీనివాస్, బోదు సాయిబాబా, ఎజాజ్, రజా అలీ మీర్జాలు పాల్గొన్నారు.

## మలక్‌పేట నియోజకవర్గ బిఎస్‌పి అభ్యర్థిగా రమేష్


సమావేశంలో మాట్లాడుతున్న బిఎస్‌పి అభ్యర్థి రమేష్

**మలక్‌పేట, నవంబరు 1 ప్రభాతవార్త:** మలక్‌పేట నియోజకవర్గ బిఎస్‌పి అభ్యర్థిగా రమేష్‌ను పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ సందర్భంగా మలక్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఎస్‌పి భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు. పార్టీ నాపై నమ్మకంతో అభ్యర్థిగా ప్రకటించినందుకు అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. మలక్‌పేటలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బిఎస్‌పి జెండాను ఎగరవేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి : తీగల


సలీంనగర్‌లో పర్యటిస్తున్న అజిత్‌రెడ్డి, చిత్రంలో సునరితారెడ్డి తదితరులు

**మలక్‌పేట, నవంబరు 1 ప్రభాతవార్త:** ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మలక్‌పేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి పేర్కొన్నారు. మూసారాంబాగ్ డివిజన్ సలీంనగర్‌లో ఆయన పర్యటించిన స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయాలంటే సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని బిఆర్ఎస్‌కు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, చంద్రశేఖర్, సామ్యూల్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళగా తనకు అవకాశం కల్పించాలని రాహుల్‌కు మేయర్ పారిజాత మొర

**సరూర్‌నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేయడానికి అభ్యర్థిత్వాన్ని ఆశించి భంగపడ్డ టిపిసిసిప్రధానకార్యదర్శి, బడంగ్‌పేట్‌కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బుధవారం రంగారెడ్డి జిల్లాలోని కల్వకుర్తి, షాద్‌నగర్‌లలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి తన ఆవేదనను వ్యక్తం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్ నుండి ప్రచారానికి బయలు దేరుతున్న రాహుల్‌ను కలిసిన ఆమె మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం విషయంలో పునరాలోచించి మహిళనైన తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తన వినతికి రాహుల్ సానుకూలంగా స్పందించారనీ తనకు పోటీ చేసే అవకాశం కల్పిస్తారనే నమ్మకం ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి : కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి

**నేరేడ్‌మెట్, నవంబర్ 1 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటేసి అత్యంత మెజార్టీ అందించాలని నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని మధురానగర్‌లో ఆమె ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు బొట్టు పెడుతూ బి.ఆర్.ఎస్ పథకాల గురించి వివరించి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటు వేసి గెలపించాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ మల్కాజిగిరి అభివృద్ధి మర్రి రాజశేఖర్ రెడ్డితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ బి.ఆర్.ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, శివ, రాజేష్, రవీందర్, నారాయణ రెడ్డి, మల్లేష్, సుమన్, రమేష్, శ్యామ్, నవీన్, ఉత్తమ్‌రెడ్డి, రోహిత్, అవినాష్, సాయి, శోభ, పరిమళ, రమాదేవి, నవనీత, విజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలి : ముత్యాల

**సైదాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** తాను కాంగ్రెస్‌లో చేరలేదని, కొంత మంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ముత్యాల సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్, ఎల్‌బినగర్ ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడనయి తాను ఇటీవల బిఆర్ఎస్‌లో చేరడం జరిగిందన్నారు. అయితే కొందరు తాను కాంగ్రెస్‌లో చేరానని, పాత ఫోటోలు సోషల్ మీడియాలో పెడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్, బిజెపిలు ఎన్ని కుట్రలు చేసినా ఎల్‌బినగర్‌లో సుధీర్‌రెడ్డి మరోసారి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ 6 పథకాలు : కెఎల్ఆర్


కెఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పలు పార్టీల నాయకులు

**హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఆరు పథకాలను గడపగడపకు తీసుకువెళ్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కేఎల్ఆర్ సమక్షంలో బుధవారం ఆర్కేపురం డివిజన్‌కు బిఆర్ఎస్‌నుండి 100మంది యువకులు, మహిళలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పున్నా గణేష్‌నేత ఆధ్వర్యంలో టెలిఫోన్‌కాలనీలో చిలుక ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వాసవికాలనీలో ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, బండి మధు, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, గట్ల రవీంద్ర, ఎన్ఎస్‌యుఐ శివ పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ ఇందిరానగర్‌లో కార్పొరేటర్ రజితరెడ్డి ప్రచారం

**ఉప్పల్, నవంబరు 1 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప, గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, నెహ్రూనగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.పరమేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ఇంటింటికి ప్రచారం చేస్తున్నామని తెలిపారు. పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తవిడబోయిన గిరిబాబు, ఎండి.రఫీక్, సుర్వి మురళీగౌడ్, భాస్కర్, జలీల్‌పాషా, ఉపేందర్‌రెడ్డి పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చా : కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్


మార్నింగ్‌వాక్‌లో మాట్లాడుతున్న మధుయాష్కీగౌడ్

**హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చానని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కిగౌడ్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్‌డివిజన్ ఆనంద్‌నగర్ మహావీర్ హరినవనస్థలి నేషనల్ పార్క్‌లో బుధవారం మార్నింగ్‌వాక్‌లో పలువురిని మధుయాష్కీగౌడ్ కలిసి ఎన్నికలలో మద్దతుఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కాలనీ సమస్యలనే మేనిఫెస్టోగాపెట్టి వాటిని పరిష్కరిస్తానని, అమెరికాలో న్యాయవాదిగా పని చేస్తూ ఇక్కడికి వచ్చి రాజకీయాల్లో సేవ చేయడానికి మాత్రమే వచ్చానన్నారు. మీ పిల్లల పైచదువులకు అమెరికా, ఇతర దేశాలకు పంపడానికి వారికి అన్ని రకాలుగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వజీర్ ప్రకాష్‌గౌడ్, కృపాకర్‌రెడ్డి, శైలజరెడ్డి, పుష్పలత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసిన ప్రభుత్వానికి అండగా ఉందాం: బండారి లక్ష్మారెడ్డి


నాచారంలో మేనిఫెస్టో అంశాలను ప్లకార్డులతో ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి బిఎల్ఆర్, కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, నవంబర్ 1 ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమం చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉందామని ఉప్పల్ బీఆర్ఎస్‌అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాచారం డివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజన్ శేఖర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బిఎల్ఆర్ ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టో అంశాలను ప్లకార్డులతో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధిచెబుతారని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే నియోజక వర్గ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తానని హామినిచ్చారు. నియోజక వర్గానికి చేయవలసింది చాలా ఉందని సమస్యలన్నీ తనకు తెలుసునన్నారు. వాటిని పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి తన గెలుపుకోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి : కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి

**నేరేడ్‌మెట్, నవంబర్ 1 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటేసి అత్యంత మెజార్టీ అందించాలని నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని మధురానగర్‌లో ఆమె ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు బొట్టు పెడుతూ బి.ఆర్.ఎస్ పథకాల గురించి వివరించి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటు వేసి గెలపించాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ మల్కాజిగిరి అభివృద్ధి మర్రి రాజశేఖర్ రెడ్డితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ బి.ఆర్.ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, శివ, రాజేష్, రవీందర్, నారాయణ రెడ్డి, మల్లేష్, సుమన్, రమేష్, శ్యామ్, నవీన్, ఉత్తమ్‌రెడ్డి, రోహిత్, అవినాష్, సాయి, శోభ, పరిమళ, రమాదేవి, నవనీత, విజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని బియన్‌రెడ్డినగర్ డివిజన్, సాహెబ్‌నగర్ వీకర్ సెక్షన్‌లో డివిజన్ వార్డు కమిటీ మెంబర్ గంగం శివశంకర్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం.
(ప్రభాతవార్త, వనస్థలిపురం)

## మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు : ఎమ్మెల్యే మైనంపల్లి


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

**హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** మౌలాలిడివిజన్ హనుమాన్ నగర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో 6 పథకాలను వివరించి రానున్న ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల తరువాత ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ సమస్య పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వెంకటేశ్వర్లు గణేష్, పోచయ్య గణేష్, రవికుమార్ గుప్త, వాసుదేవగుప్త గణేష్‌గుప్తాతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గౌతంనగర్ డివిజన్, ఇఎన్‌నగర్ తీన్ కమన్‌వద్ద పుష్పలత ఆధ్వర్యంలో కనకలక్ష్మి, ఉమారాణి, బక్కి పద్మా, కృష్ణవేణి, లక్ష్మితోపాటు బిఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 300 మంది మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో ఉండే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్‌యాదవ్, రాంచందర్, జీవన్‌రెడ్డి, సుమలతయాదవ్, నాగరాజు, సంతోష్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను, కేంద్ర పథకాలను ప్రచారం చేయాలి: అందెల


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** ఈ ఎన్నికల్లో బిజెపికి చెందిన ప్రతి నాయకుడు, కార్యకర్త తానే అభ్యర్థిగా భావించి మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీ గెలిచే విధంగా ప్రచారం చేయాలని నియోజకవర్గ భాజపా అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్ పిలుపునిచ్చారు. మీర్‌పేట్ సిద్దాల దశరథ కాంప్లెక్స్‌లో బుధవారం రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు, జిల్లెలగూడ మాజీ ఎంపిటిసి సిద్దాల దశరథ ఆధ్వర్యంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు, మీర్‌పేట్ కార్పొరేటర్ పెండ్యాల నర్సింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ఈ నెల రోజులు కష్టించి పనిచేసి బిఆర్ఎస్ ప్రభుత్వవైఫల్యాలను, కేంద్ర ప్రభుత్వపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. బిజెపి విజయం సాధించగానే మీర్‌పేట్ కార్పొరేషన్‌లో పెంచిన ఇంటి పన్నులను తగ్గిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొలన్ శంకర్‌రెడ్డి, జంగయ్య యాదవ్, సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, మద్ది రాజశేఖర్‌రెడ్డి, పస్నూరి బిక్షపతిచారిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో బీజెపి అధికారంలో రావడం ఖాయం : ఆకుల రాజేందర్

**నేరేడ్‌మెట్, నవంబర్ 1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెలలో జరిగే ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం బీజెపి అభ్యర్థి అధిక మెజార్టీతో గెలుపు సాధిస్తారని మాజీ ఎమ్మెల్యే, బీజెపి రాష్ట్ర నాయకులు ఆకుల రాజేందర్ తెలిపారు. బుధవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జికె ఫంక్షన్ హాల్‌లో అసెంబ్లీ కన్వీనర్ పంజాల సదానంద గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజలకు ఎన్నికల సమయంలో ఎన్నో హామీలను ఇచ్చి గెలిచిన తర్వాత వాటిని అమలు పరచడంతో విఫలం అయ్యిందన్నారు. నిరుద్యోగ భృతి, డబల్ బెడ్‌రూమ్, కేజీ టూ జీపి ఉచిత విద్య వంటి పథకాలు ఇప్పటికి ఎవ్వరికి అందలేదన్నారు. ఈ నెలలో జరగబోయే ఎన్నికల్లో మల్కాజిగిరి బీజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి అధిక ఓట్లు వేసి విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాయకులు జి.కె హన్మంత్‌రావు, రవి యాదవ్, డి.ఎన్ వెంకటేష్, బాలచందర్, డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ, ఓం కార్తిక్, రవి, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు ప్రజల బ్రహ్మరథం : సత్తయ్య


బిఆర్ఎస్ ప్రచారం నిర్వహిస్తున్న కొత్తకుర్మ సత్తయ్య తదితరులు

**తుర్కయంజాల్, నవంబరు 1 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపుకోసం తుర్కయంజాల్ మున్సిపాలిటీ 12వ వార్డులో డీసీసీబీ ఉపాధ్యక్షుడు కొత్తకుర్మ సత్తయ్య బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలిపించాలని ప్రజలను కోరామని తెలిపారు. ఇబ్రహీంపట్నంలో నాలుగోసారి కిషన్‌రెడ్డి విజయం తథ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, ఆర్ల కృష్ణ, కొంతం యాదిరెడ్డి, మేతరి అశోక్, నల్లవెల్లి నిరంజన్‌రెడ్డి, వస్పరి బాబయ్య, మేతరి శంకర్, రఘు, సుధాకర్, శ్రీశైలం, బి.శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.